## ఎస్సెస్సీ విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేత

గోదావరిఖని, మార్చి 15:సింగరేణి సెక్టార్-2 హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం కరస్పాండెంట్, ఏజీఎం లక్ష్మీనారా యణ హాల్ టికెట్లను అందించారు. హెచ్ఎం శ్రీనివాస రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 385 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**K.Kiran Kumar & Others** ...Opponents
**NOTICE**
To
**O-1 KODURUPAKA KIRAN KUMAR, S/o. VIJAYKUMAR, H.No.14-5-515, ParashuramNagar, Godavarikhani Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 448 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**N.Srinivas & Others** ...Opponents
**NOTICE**
To
**O-3 MOHAMMAD MUNEERUDDIN AHMED, S/o. AHMED MOHIUDDIN, H.No.18-2-137/2, Addaguntapalli , Godavarikhani, Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 436 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**M.Srinivas & Others** ...Opponents
**NOTICE**
To
**O-1 MACHIDI SRINIVAS, S/o. NARSAIAH, H.No.7-5/A, Majid wada, Manthani, Dist: Peddapalli.**
**O-6 MARAM SRINIVAS, S/o.VEERAIAH, H.No.21-1-67/B/2/7, Padmavathi Colony, Godavarikhani Dist:Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**
★I, KORANDLA SANDHYA RANI, D/o. Anantha Reddy, R/o. 5-24/10/3/D, Govindpalli, Jagityal, TS, have Changed My Name as AMIREDDY LAVANYA, W/o. Ramanja Reddy.
NT-328409

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం:
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 445 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**P.Rajashekar & Others** ...Opponents
**NOTICE**
To
**O-5 KODURUPAKA KIRAN KUMAR, S/o. K.VIJAYKUMAR, H.No.14-5-515, Parashuram Nagar, Godavarikhani Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 380 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**V.Nagaraju & Others** ...Opponents
**NOTICE**
To
**O-3 THOGARI RAJAIAH, S/o. MALLAIAH, H.No.4-2-140/3, C/o. Thirupathi Rao Advocate, Near Sangeetha Theatre, Peddapalli, Dist: Peddapalli.**
**O-6 GANGARAPU SAMPATH, S/o. ESHWARAIAH, Qr.No.MD-78/1083, Pothana Colony, 8incline Colony, Godavarikhani Dist:Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 434 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**J.Ramulu & Others** ...Opponents
**NOTICE**
To
**O-6 NADIMETLA RAJU, S/o. N.DATTADRI , H.No.21-2-71/1/1, Markandeya Colony, Godavarikhani Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 19 OF 2023
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**Sky Auto Mobiles & Others** ...Opponents
**NOTICE**
To
**O-2 BOMMAKA RAJESH, S/o. RAYALINGU, H.No.19-3-29, Markandeya Colony, Godavarikhani, Dist: Peddapalli.**
**O-5 DEVARA SRAVAN KUMAR, S/o. RAJAM, Qr.No.MB-3F, Sharadha Nagar, Godavarikhani, Dist: Peddapalli.**
**O-6 KODURUPAKA KIRAN KUMAR, S/o. VIJAY KUMAR, H.No.14-5-515, Parashuram Nagar Godavarikhani, Dist: Peddapalli.**
**O-10 KODURUPAKA KIRAN KUMAR, S/o. VIJAY KUMAR, H.No.14-5-515, Parashuram Nagar, Godavarikhani, Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 293 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**D.Hari Krishna Kanth & Others** ...Opponents
**NOTICE**
To
**O-2 MERUGU RAMESH, S/o. LAXMINARAYANA, H.No.11-2-203, Vijay Nagar, 8incline Colony, Godavarikhani, Dist: Peddapalli.**
**O-4 SAMALA BHARATH, S/o. SATHYANARAYANA, Qr.No.MD-44/603, Pothana Colony, 8incline Colony, Godavarikhani, Dist: Peddapalli.**
**O-5 GAINI MALLESH, S/o. KOMURAIAH, Qr.No.D-1725, Power House Colony, Godavarikhani, Dist: Peddapalli.**
**O-6 BEKKAM DURGAIAH, S/o. POSHAMALLU, Qr.No.T2-614, Beside Siri Buety Parlur Line, IB Colony, Godavarikhani, Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

# కవిత అరెస్ట్ రాజకీయ కుట్రే



- ఇది బీజేపీ, కాంగ్రెస్ పన్నాగమే
- కేసు విచారణలో ఉండగానే అరెస్ట్ చేస్తారా..?
- కేసీఆర్‌ను నైతికంగా దెబ్బ తీసేందుకే దుర్మార్గపు చర్య
- మండిపడుతున్న ప్రజాస్వామిక వాదులు, బీఆర్ఎస్ శ్రేణులు
- జగిత్యాలతోపాటు పలుచోట్ల నిరసనలు
- నేడు పెద్ద ఎత్తున ఆందోళనలు



జగిత్యాలలోని తహసీల్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పెద్దపల్లి, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై తెలంగాణవాదులు, బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహిస్తున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని, రాజకీయ కుట్రలో భాగమని మండిపడుతున్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ఆమెను ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈడీ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నా మహిళ అని కూడా చూడకుండా విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారని, మహిళల హక్కులను కాలరాస్తున్నారని సుప్రీం కోర్టులో కవిత కేసు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ రోజు కేసు విచారణ జరుగాల్సి ఉందని, కవిత తరపు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో ఈ నెల 19కి వాయిదా పడిందని చెబుతున్నారు. ఇది విచారణ సాగుతుండగానే అరెస్ట్ చేయడం ఏంటని ప్రజాస్వామిక వాదులు ప్రశ్నిస్తున్నారు. ఈ అరెస్ట్ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని మరో పక్క న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక చోట కేసు నమోదై మరో చోట అరెస్ట్ జరిగినప్పుడు ట్రాన్సిట్ వారెంట్ పొంది అరెస్ట్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పట్టించుకోకపోవడం పూర్తిగా అప్రజాస్వామికని ఖండిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోజే అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బతీసే ప్రయత్నాయని, ఇది అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకురాలు కవితను కావాలనే వేధింపులకు గురి చేస్తున్నారని, శని, ఆదివారాలు సెలవు దినాలని తెలిసే శుక్రవారం ఉద్దేశ పూర్వకంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, వాళ్లకు అనుకూలంగా లేని నేతలపై ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతూ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని ధ్వజమెత్తారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ కుట్ర పన్ని అరెస్ట్ చేయించాయని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలోని బీజేపీ నాయకుల కనుసన్నల్లోనే ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకరించిందని ఆరోపిస్తున్నారు. అయినా అక్రమ కేసులు, అరెస్ట్‌లు తమకేమీ కొత్తకాదని, ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని స్పష్టం చేస్తున్నారు. అరెస్ట్‌ను ఖండిస్తూ శుక్రవారం రాత్రి జగిత్యాలతోపాటు పలుచోట్ల నిరసనలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శనివారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేసేందుకు సిద్ధమయ్యారు. కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొననున్నారు.

### ఇదీ రాజకీయ కుట్రే..



ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కేంద్రం రాజకీయ కుట్రలో భాగ మే. పార్లమెంట్ ఎన్ని కల వేళ బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ ఈ దుర్మార్గానికి ఒడిగట్టారు. ఈడీ అధికారులు ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అదుపులోకి తీసుకోవడం దుర్మార్గం. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలి.

**- కోరుకంటి చందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు(పెద్దపల్లి)**

### బీఆర్ఎస్‌ను దెబ్బ తీసేందుకే..



బీఆర్ఎస్ ను దెబ్బ తీసేందుకే ఈడీ ముసుగులో కేంద్రం ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసింది. ట్రాన్సిట్ వారెంట్ లేకుండానే రాత్రి పూట అదుపులోకి తీసుకోవడం బాధాకరం. మోదీ సర్కారు అప్రజాస్వామి కంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఇలాంటి దుర్మార్గపు పార్టీకి ఎన్నికల్లో బుద్ధిచెప్పాలె.

**-దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే(పెద్దపల్లి)**

### సీఎం రేవంత్ హామీతోనే అరెస్ట్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెం ట్ ఎన్నికల తర్వాత ఎమ్మెల్యేలు, ఎంపీ ల తో వచ్చి కలుస్తానని కేంద్రంలోని పెద్దలకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యం లోనే బీజేపీ ప్రభుత్వం ఈడీని అడ్డం పెట్టు టకొని ఎమ్మెల్సీ కవితను అక్ర మంగా అరెస్ట్ చేసింది. బీఆర్ఎస్‌ను తెలం గాణ ప్రజలకు దూరం చేసేందుకే బీజేపీ, కాంగ్రెస్ కుట్రపన్ని ఈ దుర్మార్గానికి ఒడిగట్టింది.

**-పుట్ట మధూకర్, జడ్పీ చైర్మన్(పెద్దపల్లి)**

### అనుకూలంగా లేకపోవడంతోనే



బీఆర్ఎస్ తమకు అను కూలంగా లేదనే కారణంతో ఈడీ, ఇతర దర్యాప్తు సం స్థలను ఉసిగొల్పి కేంద్రం ఎమ్మెల్సీ కవి త ను అరెస్ట్ చేయిం చింది. గతంలోనూ ఝార్ఖండ్ సీఎంను సైతం ఇలాగే బెదిరించారు. ఆయన లొంగి పోవడం తో క్లీన్ చిట్ ఇచ్చారు. ఢిల్లీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్‌ను రాజకీయంగా దెబ్బకొట్టేందుకే ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎంను అరెస్ట్ చేయించారు. బీఆర్ఎస్‌పైనా కుట్రపూ రితంగా వ్యవహరి స్తున్నది. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుకు భయపడే ఈ విధంగా కక్ష సాధిస్తున్నది.

**-దాసరి ఉష, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి (పెద్దపల్లి)**

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- మూడు నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఏడారిగా మారింది
- పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలి
- పొరామాట్ నాయకులకు బుద్ధిచెప్పాలి
- మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- గోదావరిఖని, రామగుండం, పాలకుర్తిలో ముఖ్య కార్యకర్తల సమావేశం



మాట్లాడుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని/ జ్యోతినగర్/ పాలకుర్తి (రామగుండం), మార్చి 15: గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన అభివృద్ధిని చూసి పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి అఖండ మెజార్టీతో గెలిపించండి అని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసి పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలన్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని తిలక్ నగర్‌లో, రామగుండం, పాలకుర్తిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశాలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి కొప్పుల హాజరయ్యారు. ఆయాచోట్ల ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పచ్చబడ్డ రాష్ట్రాన్ని కాంగ్రెస్ సర్కారు మూడు నెలల్లోనే ఏడారిగా మార్చిందని ధ్వజమెత్తారు. ప్రజాసంక్షేమమే బీఆర్ఎస్ ప్రథమ ప్రాధాన్యమన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాలకు మేలు జరిగిందని చెప్పారు. అటు ఉద్యమంలో ఇటు తెలంగాణ అభివృద్ధిలో కీలకభూమిక పోషించిన బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా మీ ముందుకువచ్చానని, ప్రజలు ఆలోచించి ఓటేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అబద్ధాల గ్యారెంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు నరకం చూపుతున్నదని దుయ్యబట్టారు. ముఖ్యంగా సాగునీరందించకుండా పంటలను ఎండబెడుతున్నదని విరుచుకుపడ్డారు. ప్రజలు ఆలోచించి ఉద్యమపార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో అంతర్గాం జడ్పీటీసీ ఆముల నారాయణ, వైఎస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, మున్సిపల్ కార్పొరేటర్ సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి, బొడ్డుపల్లి శ్రీనివాస్, మురళీధర్, సీనియర్ నేతలు కౌశికహరి, నడిపెల్లి మురళీధర్‌రావు, ఎంపీపీ వ్యాళ్ల అనసూర్యారాంరెడ్డి, వైస్‌ఎంపీపీ ఎర్రంస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, ఎంపీటీసీ బండారిశ్రీవాణికిరణ్, కో ఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, మాజీ సర్పంచ్‌లు గోంధ్ర చందర్, పున్నంశారదసాగర్, కొప్పు పుష్పలతారాజేశం, చింతికింది సత్యనారాయణ, కరీం, ముత్యంసంతోష్‌గౌడ్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, గద్వాల నరేశ్, బైరి రామకృష్ణగౌడ్, బండిశ్రీనివాస్‌గౌడ్, అయిలేష్ యాదవ్, రాజేందర్, గుండా దేవేందర్,బెక్కం శంకర్, అష్టకల రవి, శ్రీధర్, మాదాసుశంకర్, కట్కూరిచంద్రయ్య, కార్పొరేటర్ పెంట రాజేశ్, పాముకుంట్ల భాస్కర్, బొడ్డు రజిత, నేతలు పీటీస్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, పిల్లి రమేశ్, గాధం నందు, లక్ష్మీనూతి తిరుపతి ఇనుముల సత్యం, కౌటం బాబు, నారాయణదాసు, మారుతి, ఆడప శ్రీనివాస్, జక్కుల తిరుపతి, కుడుదుల శ్రీనివాస్, గుంపుల ప్రశాంత్, కొడి రామకృష్ణ, తోకల రమేశ్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

కమాన్‌పూర్, మార్చి 15: విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఫోరం (సీజీఆర్ఎఫ్) చైర్మన్ తిరుమల్ రావు అన్నారు. కమాన్‌పూర్‌లోని పిల్లిపల్లెలో గల కేఎన్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిస్కార వేదిక ఫోరం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని పలువురు వినతి పత్రాలు అందజేశారు. విద్యుత్ సమస్యలు ఏమైన ఉంటే పరిష్కారం కోసం cpcgrf@tsnpdcl.in ద్వారా లేదా సెల్ నంబర్లు 9440811299, 8333923840, 9491307004 కు వాట్సాప్ ద్వారా వినియోగదారులు తమ దృష్టికి తీసుక రావచ్చునని తెలిపారు. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులు జీరో బిల్లులు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లి అక్కడ ప్రజాపాలన కేంద్రంలో డాటా ఆపరేటర్ వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సీజీఆర్ఎఫ్ సభ్యులు ఎన్. నరెందర్, ఆర్. చరణ్‌దాస్, ఏడీ విజయ్‌గోపాల్‌సింగ్, డీఈ ఈశ్వర్ ప్రసాద్, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, కమాన్‌పూర్ ఇంచార్జి ఏఈ రవివర్మలతో పాటు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## బీ థర్మల్‌లో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం

- తరచూ సాంకేతిక సమస్యలు

జ్యోతినగర్(రామగుండం), మార్చి 15: పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో సాంకేతి సమస్యలతో తరుచూ విద్యుదుత్పత్తికి తీవ్ర ఆటంకం కలుగుతున్నది. మూడు రోజుల క్రితం బాయిలర్ ట్యూబ్ లికేజీతో ఉత్పత్తి నిలిచిపోయింది. ఇంజినీర్లు యుద్ధప్రతిపాదికన మరమ్మతు పనులు చేపట్టి గురువారం సాయంత్రం 6గంటలకు ఉత్పత్తి దశలోకి తీసుకువచ్చారు. మళ్లీ అర్ధరాత్రి బాయిలర్‌లో ట్యూబ్ లికేజీ ఏర్పడింది. దీంతో శుక్రవారం కూడా కరెంట్ జనరేట్ కాలేదు. 50 ఏళ్ల జీవితకాలం పూర్తి చేసుకున్న ఈ బీ థర్మల్‌లో ఇటీవల అగ్నిప్రమాదం జరిగింది. అప్పటి నుంచి 15 రోజుల్లో నాలుగుసార్లు విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలిగింది.

## రూ. 13 లక్షలు పలికిన తైబజాజర్ వేలం

సుల్తానాబాద్, మార్చి 15 : సుల్తానాబాద్ మున్సిపల్ తైబజార్ వేలం రూ. 13 లక్షలకు పొన్నం శ్రీనివాస్ కైవసం చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తైబజార్ వేలం కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు అధ్యక్షతన నిర్వహించారు. పశువుల సంతను కామ సంపత్ రూ. 20 వేలకు దక్కించుకున్నాడు. దీంతో వేలం పూర్తయినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి

జ్యోతినగర్, మార్చి 15: ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచంధర్ అన్నారు. శుక్రవారం రాత్రి ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, రామగుండం సీపీ ఎం శ్రీనివాసులు, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్‌కుమార్ బాబులతో కలిసి రివ్యూ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు శాఖల వారీగా తమ ప్రతి నివేదికను చదివి వినిపించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 439 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**N.Srinivas & Others** ...Opponents
**NOTICE**
To
**O-3 GOLI SATHISH, S/o. G.VENKATNARSAIAH, H.No.14-62, Wagugadda, Manthani, Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 382 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**M.Srinivas & Others** ...Opponents
**NOTICE**
To
**O-2 RAMSETTI NAGARAJU, S/o. RAJESHWAR RAO, Qr.No.T2-468, Thilak Nagar, Godavarikhani Dist: Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB No. 300 OF 2022
Between:
**M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam.** ...Disputant
AND
**G.Sridhar & Others** ...Opponents
**NOTICE**
To
**O-2 MABBU NARAYANA, S/o. POCHAMALLU, H.No.4-6-426/5/B/1, Annapurna Colony, Ntpc, Jyothinagar, Dist: Peddapalli.**
**O-3 CHANDUPATLA MALLA REDDY, S/o.NARASIMHA REDDY, H.No.6-2-297/1, Uday Nagar, Godavarikhani Dist:Peddapalli.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR**

## పకడ్బందీగా పది పరీక్షులు

పెద్దపల్లి, మార్చి15: జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై డీఈవో డీ మాధవితో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 7,728 మంది విద్యార్థులకుగాను 45 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, సైన్స్ పరీక్ష మాత్రం మార్చి 26, 28 తేదీలలో ఉదయం 9 :30 గంటల నుంచి 11 గంటల వరకు ఉంటాని వివరించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడుపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. హాల్ టికెట్లు వెబ్ సైట్ bse.telangana.gov.in లో ఉన్నాయని, విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలు లేదని స్పష్టం చేశారు.

## పేదల సంక్షేమమే ధ్యేయం

ఎలిగేడు, మార్చి 15: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం 18 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక-రాజనర్సయ్య, ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్‌రావు, ఎంపీడీవో భాస్కర్‌రావు, తహసీల్దార్ జే స్వర్ణ, ఎంపీవో అనిల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, మార్చి 15: పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 23 మందికి కల్యాణలక్ష్మి, 17 మందికి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయరమణారావు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతిశ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, ఎంపీడీవో గున్నాల శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఆర్ఐలు నవీన్‌రావు, ఇంతియాజ్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

గోదావరిఖని, మార్చి 15: సింగరేణిలో ఖాళీగా ఉన్న 327 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో, 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు సీఎండీ బలరాం నాయక్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కేడర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులు 42, మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులు 7, నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో జూనియర్ ఇంజినీర్ ట్రైనీ పోస్టులు 100, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ పోస్టులు 9, అసిస్టెంట్ ఫోర్‌మెన్ పోస్టులు 24, ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 47, ఎలక్ట్రీషియన్ పోస్టులు 98 కలిపి మొత్తం 328 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు ఏప్రిల్ 15 నుంచి మే నెల 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పూర్తి వివరాలకు ఏప్రిల్ 15 తేదీ నుంచి సింగరేణి సంస్థ వెబ్‌సైట్ తెలిపారు.

## కారుణ్య నియామక పత్రాల అందజేత

రామగిరి, మార్చి 15: సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతొ మెడికల్ అన్‌ఫిట్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్లు 13 మందికి కారుణ్య నియామక పత్రాలను ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రఘుపతి, పీవో రాజేందర్, పీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ అసిస్టెంట్ సెక్రెటరీ డీటీ రావు, శ్రీనివాస రావు, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, డీవైపీఎంలు మారుతి, గుర్రంశ్రీహరి లపాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల దినోత్సవం

పెద్దపల్లి, మార్చి15: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, తెలంగాణ వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టౌటం చేతన సోనీ, రాష్ట్ర అధ్యక్షుడు ప్రకాష్ కుంట, పౌర సరఫరాల శాఖ అధికారి ఏ ప్రేమ్ కుమార్, జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ కే విశ్వేశ్వర్ వినియోగదారులు మోసపోకుండా, మోసపోయిన సందర్భంలో తీసుకోవల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. వస్తువులు కొనుగోలు చేసే సమయలో తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని సూచించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీవైఎస్‌వో సురేశ్, ఆర్టీవో, రంగారావు,ఎల్‌డీఎం వెంకటేశ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.